Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఆగస్టు 22, 2025 | సంపుటి - 20 | సంచిక 324 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



న్యూఢిల్లీ : విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

మిగతా 2లో



## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు.

2లో

# నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?

ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్



హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారిం చింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు.

2లో



## లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది.

మిగతా 2లో



## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ : భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవా లన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది.

2లో

## కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం, ఆగస్టు21 : కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

మిగతా 2లో



## ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు

కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

బెల్లంపల్లి : మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ప్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు.

2లో

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి



అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ

న్యూఢిల్లీ : భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

2లో

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా

యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా

కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్ : తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ..

2లో



## మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో కట్టడాలు

ఫిర్యాదుతో స్పందించి కూల్చివేసిన హైడ్రా

సుమారు 400 కోట్ల విలువ భూమికి ముక్తి

హైదరాబాద్ : హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణజలో వచ్చిన ఫిర్యాదును ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు.

మిగతా 2లో

## నాపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా

సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



హైదరాబాద్ : సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయట పెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకు న్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో

# ఢిల్లీ సీఎంపై దాడి వ్యవహారం

**రేఖాగుప్తాకు జడ్ ప్లస్ భద్రత**

**ఢిల్లీ కమిషనర్‌గా సతీశ్ గోల్చా నియామకం**



న్యూఢిల్లీ,ఆగస్ట్21 : ఢిల్లీ సిఎం రేఖాగుప్తాపై దాడితో పరిణామాలు వేగంగా మారాయి. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను మార్చడంతో పాటు సిఎం రేఖకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించారు. ఈ క్రమంలో ఢిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశిభూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం ఢిల్లీ జైళ్ల డీజీగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదిలా ఉండగా.. సంజయ్ అరోరా పదవీ విరమణ నేపథ్యంలో ఆగస్టు 1న ఢిల్లీ సీపీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎస్‌బీకే సింగ్.. హోం గార్డ్స్ డీజీగా కొనసాగనున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్' కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు.. పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జిభాయ్(41)గా గుర్తించారు. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. దిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు- నిందితుడు పోలీసులకు చెప్పినట్లు- జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేఖా గుప్తా(51)పై దాడి జరుగడంతో ఆమెకు కేంద్రం 'జెడ్' కేటగిరి భద్రతను కల్పించింది. ఆమె అధికారిక నివాసం, క్యాంప్ కార్యాలయంలో కూడా పారామిలిటరీ బలగాలకు చెందిన విఐపి సెక్యూరిటీ- గ్రూప్(విఎస్‌జి) భద్రత కల్పించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి భద్రత బాధ్యతలను సిఆర్‌పిఎఫ్ తీసుకుంది. ఆమెకు జెడ్ కేటగిరి భద్రత కల్పించారు. ఇప్పుడు ఆమెకు 24 గంటల పొడవునా పాతిక మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు భద్రత కల్పిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, కర్ణాటక గవర్నర్లు వంటి హైప్రొఫైల్ వ్యక్తులకు కూడా భద్రత కల్పిస్తోంది. ఇదిలావుండగా 26వ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. దీనికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గోల్చా ప్రస్తుతం తీహార్ జైలు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆయన గతంలో ఢిల్లీ పోలీస్ డిసిపి, జాయింట్ సిపిగా కూడా పనిచేశారు. ఆయన ఎస్‌బికె సింగ్ స్థానంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన

**ఏపీఎం టెర్మినల్స్ సంస్థతోప్రభుత్వం ఒప్పందం**

అమరావతి,ఆగస్ట్21 : ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక -టె-ర్మినల్స్ ఏర్పాటు-, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం -టె-ర్మినల్స్ సంస్థ ఏర్పాటు- చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఏసిబికి చిక్కిన ఆర్మూర్ ఎంవిఐ అధికారి

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**

నిజామాబాద్,ఆగస్ట్21 : ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. వాహనానికి సంబంధించి చెక్‌లిస్ట్‌లో క్లియరెన్స్ కోసం ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్ చేశారు. సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవిఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి అసిస్టెంట్. తిరుపతి వాహనం యజమానికి 25వేలు అందించాడు. అధికారి అసిస్టెంట్ ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. గతంలో ఏవైనా అవకతవకలు జరిగాయని పరిశీలించిన తర్వాత ఎంవిఐ అధికారి ఇంట్లో, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అధికారుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

**రైతలుకు బండి సంజయ్సమాధానం చెప్పాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**

కరీంనగర్,ఆగస్ట్21 : తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించొద్దు

**ఏపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్**

హైదరాబాద్, ఆగస్టు21 : అధికారులపై దాడి చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలా కాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు.

## లొంగిపోయిన మావో అగ్రనేతలు

హైదరాబాద్,ఆగస్ట్21 : మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ- మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ- సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు- పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ-ఎల్‌ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

## లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం

**ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన**

**తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది. భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు- సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ-వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ- అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు-.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

**యూరియా కోసం రైతులకు అగచాట్లు**

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

నల్లగొండ, ఆగస్టు21 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో 40 కోట్లతో స్మృతివనం

**మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

హైదరాబాద్ : మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

## ప్రశాంతంగా మేడారం జాతర నిర్వహణ

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి**

వరంగల్,ఆగస్ట్21 : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం 'సమ్మక్క సారలమ్మ' జాతరకు వచ్చే భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పిస్తాం అని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు- చేస్తాం అని తెలిపారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.152.96 కోట్లు- కేటాయించింది. తొలి విడత కింద రూ.150 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్తు, పారిశుద్ధం తదితర మౌలిక సదుపాయాలు భక్తులకు అందుబాటు-లోకి రానున్నాయి. ప్రతి రెండేళ్లకోసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది.గత ప్రభుత్వం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు. తూర్పు నియోజకవర్గంలోని కాలనీలు ముంపుకు గురి కాకుండా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వరద కాలువ నిర్మాణం పూర్తయితే వరంగల్ తూర్పు వరద ముంపు గురి కాకుండా ఉంటుంది. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతాం' అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.

## ఉప ఎన్నిక వస్తే ఎదుర్కొంటా: తెల్లం

భద్రాచలం,ఆగస్ట్21 : తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిద్ధమైట్లు తెలుస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న స్పీకర్.. 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలుస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. జూలై 25వ తేదీన విచారణ చేసిన న్యాయస్థానం మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. ఇక, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి చర్చనీయాంశం అయింది. తాజాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇస్తారని అంశంపై చర్చ కొసాగుతుండగా.. ఈ అంశంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ.. తనకు ఎటువంటి నోటీసులు రాలేదన్నారు. భద్రాచలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగానే ఉన్నాను.. అటువంటి పరిస్థితి వస్తుందని అనుకోవటం లేదని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నాను అని ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ది లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట



### వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ
### సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

హైదరాబాద్,ఆగస్ట్21 : యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷-రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

## అదుపులోకి రాని బంగారం ధరలు

### యధావిధిగా ధరల దోబూచులాట

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : దేశంలో బంగారం ధరలు దూసుకు పోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. లక్ష దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 92-94 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అవే ఇప్పుడు నిజం అయ్యాయి. గుడ్ రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.37,220కు చేరుకుంది.

## యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

### సొమ్మసిల్లిపడిపోయిన రైతు.. తలకు గాయాలు

మహబూబాబాద్ : రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా మహబూబాబాద జిల్లా మరిపెడ మండలం మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. అదే బాధలో యూరియా కోసం గురువారం రాగా లైన్‌లో నిలబడి ఒక్కసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర గాయమైంది.

## నిగ్రహం కోల్పోతున్న నేతలు

### విమర్శల్లో బజారు భాష తగదు


రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి. రాజకీయాల్లో బజారు భాష రాకుండా చూస్తే మంచిది.

## జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరుల హల్‌చల్

బెల్లంపల్లి : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## క్షణమైనా ఏమరుపాటొద్దు

నేడు మనుషుల్లో పాపభీతి నశించిపోతున్నది. దీనిపై ఆత్మ పరిశీలన అవసరం. దైవ సన్నిధిలో హాజరు కాకముందే తమ ఆచరణలకు సంబంధించి జవాబుదారీ వహించాల్సి ఉంటుందన్న విషయాన్ని వారు సదా గుర్తుంచుకోవాలి. 'ప్రభువు సన్నిధిలో హాజరు కావాల్సి ఉంటుందనే భయం కలిగి ఉండే వ్యక్తికి రెండు స్వర్గాలు లభిస్తాయి' అని ఖురాన్‌లో అల్లాహ్ సెలవిచ్చారు. దేవుడు మనిషికి మంచి ఏదో, చెడు ఏదో తెలుసుకొనే విచక్షణా జ్ఞానాన్ని ప్రసాదించాడు. దాని ఆధారంగా అతడు స్వర్గానికి వెళ్లాలా, నరకానికి వెళ్లాలా అనేది నిర్ణయించుకోవాలి. స్వర్గానికి వెళ్లాలి అనుకొనేవారు దైవం పట్ల భయం, భక్తి కలిగి ఉండాలి. దైవ ప్రవక్త (స) ప్రబోధం ప్రకారం.. పాపులను ప్రళయ దినాన నరకానికి తీసుకొచ్చినప్పుడు వారికి 70 వేల కళ్లాలుంటాయి. వారు అనేక కఠిన శిక్షలను అనుభవించాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతీ విశ్వాసి ఎల్లప్పుడూ సావధానంగా ఉంటూ, పరలోక చింతనలో జీవితాన్ని గడపాలి. తాను నేర్చుకొన్న విద్యకు అనుగుణంగా మనిషి వాటిని ఆచరించాడా లేదా అనే విషయాన్ని దేవుడి దర్బారులో ప్రశ్నిస్తారు. ప్రతీ మనిషి తాను ఆర్జించిన జ్ఞానం ద్వారా అల్లాహ్‌ను గ్రహించగలగాలి. ధర్మ సమ్మతమైన మార్గాల ద్వారానే డబ్బు సంపాదించాలి. దాన్ని షరియత్ అనుమతించిన పనుల్లోనే ఖర్చు పెట్టాలి. దుబారాగా ఖర్చు పెడితే పర లోకంలో నేరస్తుడిగా శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. దేవుడిచ్చిన శారీరక శక్తిని, సామర్థ్యాన్ని దైవం ఆదేశాలను నిర్వర్తించడం కోసమే వినియోగించాలి. ప్రళయ దినాన భూమి కూడా మనుషులు చేసిన పాప పుణ్యాల గురించి సాక్ష్యం చెప్తుందని దైవ ప్రవక్త (స) బోధించారు. కాబట్టి క్షణమైనా పరలోకం పట్ల ఏమరుపాటు తగదు. దీని కోసం ఇహ లోకంలో భక్తి, విశ్వాసాలతో కూడిన జీవితాన్ని గడపాలి.



ఆధ్యాత్మికం

# కార్మికుని కుటుంబానికి మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** గుండె పోటుతో మరణించిన సామల రామ్మూర్తి (గ్రీస్ హెల్పర్) కుటుంబానికి, ఓసీపీ.3 ప్రాజెక్ట్ యాజమాన్యం గురువారం మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేసింది. ఉదయం ప్రాజెక్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రాజెక్టులో గ్రీస్ హెల్పర్ గా విధులు నిర్వహించి గుండె పోటుతో మరణించిన రామ్మూర్తి కుటుంబానికి ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్ సంతాపం తెలియజేస్తూ, ఆయన భార్య సామల లావణ్య కు రూ. 15 లక్షల, 36 వేల 639 లను మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ దుఃఖ సమయంలో దేవుడు బాధిత కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ డబ్బులను పిల్లల చదువులకు, ఇంటి ఖర్చులకు వినియోగించాలని, అలాగే ఈ డబ్బులను ఎవ్వరికి అప్పు ఇవ్వరాదని, వడ్డీ డబ్బులు తక్కువగా వచ్చినప్పటికీ ఏదైనా బ్యాంకులో ఎఫ్‌డి రూపంలో భద్ర పర్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఇంకా ఈ కార్య క్రమంలో ఏఐటియుసి ఏరియా సహాయ కార్యదర్శి శాంసన్, స్తానిక సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకి స్ఫూర్తిగా నిలుస్తున్న బిజెపినేత గొట్టిముక్కుల

**- ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు..**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రజాధారణ పొందారని ఆయన అభిమానులు, బిజెపి కార్యకర్తలు పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు రేండ్ల వేణు, లింగంపల్లి కరుణాకర్ ఆద్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, జీవిఎస్ఆర్ యువసేన ఆద్వర్యంలో 12యేళ్ళుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. బిజెపి పార్టీ ఇచ్చే ఆందోళన, నిర్మాణాత్మక కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతూ, నూతన కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనేకమంది యువకులను పార్టీలో చేరేవిధంగా ఆయన కృషి చేస్తున్నరని వివరించారు. భవిశ్యత్తులో అనేక ఉన్నత పదవులను అధిరోహించి దేశంకోసం ధర్మంకోసం పనిచేసే శక్తిని ప్రసాదించాలని కోరారు. రక్తదానంలో 30మంది కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు, అదేవిధంగా జెండాకూడలిలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో నాయకులు బాల్త ప్రశాంత్, గజ్జెల శ్రీనివాస్, భానుప్రకాష్, వేణుగోపాల్, కోతుల సంజీవ్, సొన్నాయిటెంకం రాజ్, అఖిల్, బన్నీ, వంశీ, తిరుపతి, చింటూ, ప్రశాంత్, వేణు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం



**ఇల్లంతకుంట, ఆగస్టు 21,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి మండలాధ్యక్షుడు భూమల్ల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ....
మండలకేంద్రంలో రోడ్డు విస్తరణ పనులతో పాటు గ్రామాల్లో గుంతలమయమైన మట్టి దారులను పూడ్చాలని కోరారు. పెద్దలింగాపూర్ 11/6 కెనాల్ పనులు పూర్తి చేసి గ్రామాల్లోని బస్టాండ్ల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం, దోమల బెడద, విష జ్వరాలపై చర్యలు చేపట్టి, అర్హులందరికీ ఇండ్లు, రైతులకు రుణమాఫీనిపూర్తిగా అందించి కృత్రిమ యూరియా కొరతపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు డిసిట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తక్క, రోండ్ల మధుసూదన్ రెడ్డి, మామిడి హరీష్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండలాధ్యక్షులు నాగసముద్రల సంతోష్, నాయకులు చిమ్మరగొట్టు శ్రీనివాస్, లంకుంజు చంద్రం, గైని శ్రీనివాస్ గౌడ్, పినికాసి అనిల్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, పిల్లి వేణుగోపాల్, గుంటివేణు, కూనవేణి బాలరాజు, కుడుముల శ్రీహరి, కూనవేణి కార్తీక్, జక్కులరమేష్,బరిగే దేవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఊడిన బస్సు చక్రాల రాడ్డు.... తప్పిన ప్రమాదం

**ఇల్లంతకుంట, ఆగస్టు 21,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ వద్ద గురువారం ఆర్టీసీ బస్సుకు చక్రాల మధ్య రాడు ఉడిపోయి పెను ప్రమాదం తప్పింది.సిరిసిల్ల నుండి ఇల్లంతకుంట వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు అకస్మాత్తుగా రాడు ఊడిపోయి అదుపు తప్పడంతో బస్సులో ప్రయాణిస్తున్న 50మంది ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంతో బస్సును అదుపులోకి తెచ్చి తమ ప్రాణాలను కాపాడినట్లు ప్రయాణికులు తెలుపగా గుంతల రోడ్ల మూలంగానే బస్సుకు ఈ పరిస్థితి ఏర్పడినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.




# శివారులో భూ బకాసురులు చొరబడ్డారు

**◆ వందల ఎకరాల భూమి కబ్జా... ◆ మారిన ప్రభుత్వం మారని అధికారుల తీరు..?**

**ధర్మారం, ఆగస్టు,21 (ది క్రైమ్ న్యూస్) :** ఊహకందని విధంగా ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుంది, మొత్తం శివారులో భూ ఆక్రమణ దారులే ఉన్నారు. వివరాల్లోకి వెళితే... పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఆక్రమించుకున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమి వందల ఎకరాలు భూ బకాసురుల చేతుల్లో బందీ అయ్యింది, గత కొన్ని ఏండ్ల తరబడి నాయకులు ఎన్నికలు వచ్చిన ప్రతి సారి హామీలు ఇవ్వటం వరకే సరిపోతుంది, ఐతే ఓటు బ్యాంక్ ఎక్కడ పోతుందా అనే భావనతోనే భూ ఆక్రమణ దారులు నియోజకవర్గం ప్రజలు కావటం వలన నాయకులు ఈ భూ సమస్యను ఎటూ తేల్చకుండా పోతున్నారని ప్రజలు అనుకుంటున్నారు. చట్ట పరంగా చర్యలు తీసుకోవలసిన అధికారులు ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారటం లేదని, రెవెన్యూ



అధికారులకు రాజకీయ నాయకులకు గ్రామస్తులు ఎన్నో సార్లు వినతి పత్రాలు అందించి మొర పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి, అయితే ఇప్పుడు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూమి కాపాడుట కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ జీవో ద్వారా మళ్ళీ భూమి లేని పేద రైతులకు భూ పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం తెలుసుకున్న భూ బకాసురులు కొందరు ఇష్టానుసారంగా భూ కబ్జా చేస్తున్నారు. అధికారులు మామూళ్ల నిద్ర మత్తులో ఉంటున్నారని గ్రామంలో పుకార్లు లేకపోలేదు ఈ విధంగా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేసి నర్సింగాపూర్ గ్రామానికి భవిష్యత్ తరాలకు మంగళం పాడినట్టే అవుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు మరియు పాలకులు ఇప్పటికైనా ఎవరి మెప్పుకోసం కాకుండా భూ ఆక్రమణ దారుల చెర నుండి భూమి కాపాడి గ్రామంలో భూమి లేని వారు ఎందరో ఉన్నారు వాళ్లను మాత్రమే గుర్తించి భూ పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 7న ఛలో హైదరాబాద్

## ఐఎఫ్టీయూ పిలుపు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కాలనీ, సెంటినరీ కాలనీల్లో గురువారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ద్వారా సమావేశాలు జరిగాయి. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న, ఉపాధ్యాక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే సదస్సుకు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఉండాలనీ, ఇంకా ఇతర సమస్యల పరిష్కారం ఈ సదస్సు ఉద్దేశమన్నారు. సింగరేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంటాక్ట్ కార్మికులకు, 2013 సంవత్సరంలో హై పవర్ కమిటీ వేతనాలు ఇస్తామని అగ్రిమెంట్ జరిగిందని, దాని అమలుకు సింగరేణి యాజమాన్యం పూనుకోవడం లేదని వారు ఆరోపించారు. వెంటనే వారికి హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని వారు కంపెనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నాటి నుండి నేటికి శ్రమదోపిడికి గురవుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ హై పవర్ వేతనాలు, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు 15 శాతం లాభాలవాట చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో నాయకులు పి.లింగయ్య, బొంతల రాజేశం, పి.రమేష్, జి.లింగయ్య, పి.రాజనర్సు, పి.సంపత్, ఎస్.సతీష్, ఎస్కే.ఇమామ్, రాజమౌళి, నర్సింగు, ఆవునూరి వెంకటస్వామి, ఇరుగురాల మల్లేష్, ఆవునూరు సుగుణ, రామగిరి పద్మ , సులోచన, బండి ఎల్లక్క, పెద్ద పద్మ, కమల, చింతల శారద, రమేష్ ,హరిబాబు, ఇరుగురాళ్ల శంకర్, పోచక్క, చిన్న, సుగుణ, వడ్లకొండ గంగవ్వ. తదితరులు పాల్గొన్నారు.





# భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు

**◆ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో స్పెషల్ సానిటైజేషన్ డ్రైవ్.....



**శంకరపట్నం, ఆగస్టు 21,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్పల్లిలో గురువారం మండల ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో స్పెషల్ సానిటైజేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.రోడ్ల వెంట గుంతలలో నీరు నిల్వ ఉండకుండా పూడ్చి పిచ్చిమొక్కలు తొలగించడం, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా అన్ని రకాల పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని పంచాయితీ సిబ్బందిని కోరారు.ఇంటింటి సర్వేలో భాగంగా డెంగ్యూపై రాపిడ్ డయాగ్నొస్టిక్ పరిక్షను నిర్వహించి అనుమానం కలిగితే ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సిబ్బందిని ఆదేశించి, ఆకస్మిక జ్వరం,కళ్ళు ఎరుపెక్కడం,కంటి నుండి వేడిపొగలు వంటి లక్షణాలు ఏర్పడితే తప్పకుండా మండల ఆరోగ్య కేంద్రానికి రావాల్సిందిగా మండల వైద్యాధికారి వైద్యులు శ్రావణ్ కుమార్ ప్రజలకు సూచించారు.స్థానిక ఎంపీడీవో, డిప్యూటీ డిఎంహెచ్ఓ, ఎంఎల్హెపి మనుచిత్ర, హెల్త్ సూపర్వైజర్ అనీల్ కుమార్, పంచాయితీ కార్యదర్శి సరిత, ఏఎన్ఎంలు,ఆశా, పంచాయితీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా విధానంపై అవగాహన సదస్సులు జరగాలి

**- రామగుండం ఏసిపి మడత రమేష్**




**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అప్పుడే విద్యార్థులకు పూర్తి అవగాహన కలుగుతుందని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. గురువారం ఉదయం స్తానిక సింగరేణి కమ్యూనిటీ హాల్లో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన మ్యాథమెటిక్స్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడాలంటే జాతీయ విద్యా విధానం, వాటి లక్ష్యాలపై అవగాహన కలిగి ఉండాలని అందుకు తల్లిదండ్రుల పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందించాలని సూచించారు. లేనట్లయితే పిల్లలు చదువులో వెనక పడతారని వెనుకబడతారని అన్నారు. ఇక ఈ సందర్భంగా ఆయన ఎన్.సి.ఆర్.టి సభ్యుడైన సత్యనారాయణ శర్మకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్బు కేశవరెడ్డి, పిఎస్ అమరేందర్, రాష్ట్ర ట్రస్మా అడ్వైజర్ విజయ ఆనంద్, కార్తీక్, పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు యాదవ్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 3 రోజులు..3 బస్తాలు..3 కోటర్లు

**◆ చారాణకోడికి బారాన మసాలా ◆ ఖరీదు కంటే ఖర్చు ఎక్కువ ◆ బస్తా యూరియా కోసం నానా పాట్లు**
**◆ యూరియా కోసం తిరుగుతున్న రైతుల ముచ్చట్లతో కూడిన ప్రత్యేక కథనం ది క్రైమ్ న్యూస్ పాఠకుల కోసం...**

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** ఆధార్ కార్డు పాస్ బుక్కు జిరాక్స్ పేపర్లతో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం దగ్గరికి చేరుకుని యూరియా బస్తాల కోసం ఉదయం 7 గంటల నుండి ఎదురుచూస్తే 9 గంటల సుమారులో పేపర్లు తీసుకునే పిల్లగాడు వస్తే ఎగిరి గంతేసి దగ్గరికి పోయి పేపర్లు ఇవ్వడానికి ప్రయత్నిస్తే... లారీ వచ్చే అవకాశం ఉంటేనే పేపర్లు తీసుకుంటా అన్నాడు. మరి లారీ వస్తదా? ఎప్పుడొస్తది? అని అడిగితే... అది నేను చెప్పలేను లారీ రావడానికి రెండు గంటల ముందు తనకు సమాచారం వస్తుందని అప్పుడు పేపర్లు తీసుకుంటా అన్నాడు. ఒంటి గంట దగ్గరికి రానే వచ్చింది. కడుపుల ఎలుకలు తిరగడం మొదలైంది. నాలుక కూడా మందు మీదికి గుంజింది. బువ్వను పక్కకు పెట్టి మందు షాప్ కాడికి కాలు దానంతట అదే సాగింది. ఒక్కన్నే తాగడం సాంప్రదాయం కాదు గనుక పక్కూరు ఆసామి దోస్త్ కావడానికి ఎక్కువ టైం పట్టలేదు.ఇంకేముంది కోటర్ సీసా మూత తెరుచుకున్నది. గ్లాసులోకి వంగింది. రెండు ప్లేట్లమిరపకాయ బజ్జీలు కడుపులోకి జారిన సంగతే అర్థం కాలేదు. అలా ఒక రోజు గడిచిపోయింది. తిరిగి మళ్ళీ రెండో రోజు అదే తంతు. సాయంత్రానికి చిన్న ఆశ వినబడ్డది. లారీ రావడం గ్యారెంటీ అట. కాకుంటే జిరాక్స్



పేపర్లు మాత్రం ఇప్పుడే తీసుకోరట. మళ్ళీ చెప్పేదేమున్నది రెండో కోటర్ సీసా ఓపెన్ అయింది కాకుంటే చిన్న మార్పు... ఈసారి దోస్త్ మారిండు. ఇంతకుముందు లాగే మిర్చీల పొట్లంతో పాటు బజ్జీల పొట్లం పక్కకు చేరింది. రెండు అలైబలై తీసుకుంటూ యూరియా దొరకలేదన్న బాధ నుంచి నన్ను సంతోషం వైపు నడిపించినయ్. అదే ఆనందంలో తిరిగి గోడౌన్ దగ్గరికి వెళ్తే రెండు రోజులుగా పడిగాపులు కాస్తున్నారన్న సానుభూతితో జిరాక్స్ పేపర్లు తీసుకొని రేపు పొద్దుగాల మీకు గ్యారెంటీ అని చెప్పడంతో ఆరోజు పొద్దుగూకింది. ముచ్చటగా మూడో రోజు నాటికి చిట్టి రావడంతో ఆధార్ కార్డు మీద మూడు బస్తాలు దొరికినయ్. తీరా లెక్క చూస్తే యూరియా బస్తాలకు 840 అయితే నా ఖర్చు 1500 అయింది. ఇగ చారానకోడికి బారానా మసాలా పెట్టినవా? అంటూ మా ఇంటామే సర్ఫ్ ఎక్సెల్ తో ఉతుకుడు ఖాయం అందుకే ధైర్ణానికి మరో కోటర్ సీసా జేబుల పెట్టుకొని పోతా... మూడు పూలు ఆరు కాయలు అన్నట్టు మూడు రోజులు మూడు యూరియా బస్తాలు ఆరు కోటర్ సీసాలు అన్నట్టయింది నా సంగతి అంటూ పక్కనున్న వాళ్లను కడుపుబ్బ నవ్విస్తూ తన గాథను చెప్పుకున్నాడు ఒక ఉత్తమ రైతు ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన రేంజ్ లో సంతోషపడుతూ...

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**◆ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ◆ అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్ )** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ముస్లిం మత పెద్దలు వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను సందేహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్ డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి వాలంటీర్లను నియమించి వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి.భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి. ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ చేయూత కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్







**కూకట్పల్లి ఆగస్టు 21 (ది క్రైమ్ న్యూస్):** కేపీహెచ్బీ కాలనీ 2వ రోడ్ లో గల ప్రభుత్వ మండల అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ ఆధ్వర్యంలో జరిగిన చేయూత కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ సహకారంతో విశిష్ట అతిథిగా జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ఆధునిక వాటర్ ప్యూరిఫైర్ ను వారి చేతుల మీదగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలుకి అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలని మంచి ఉద్దేశంతో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెగా సిటీ డిస్టిక్ - 320(ఎ) గవర్నర్ డి.కోటేశ్వరరావు, వి.సత్యనారాయణ రావు, ఎం.అనిల్ కుమార్, సభ్యులు చేసిన సేవా దృక్పదమునకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కలిగినిడి ప్రసాద్, సుంకర సాయి, అంజి,విస్సు, పాపారాయుడు, బాబురావు, రాము, నాగేశ్వరరావు, హరి, సురేష్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి తహశీల్దార్ పై చర్యలు తీసుకోండి

**◆ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**

**మానకొండూర్, ఆగస్టు 21,(ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులపై దుర్భాషలాడిన కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండల తహశీల్దార్ లక్ష్మిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు గురువారం ఆర్డీవో మహేశ్వర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లిలోని దేవాదాయ శాఖ భూమికి సంభందించి ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుకు చర్యలపై వివరణ కోసం తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన నాయకులకు సరైన సమాధానం ఇవ్వకపోగా దురుసుగా ప్రవర్తించి తాగుబోతులంటూ తహశీల్దార్ దుర్భాషలారని ఆరోపించారు. భాద్యత గల హోదాలో దురుసుగా ప్రవర్తించడం అవమానకరంగా భావిస్తూ, ప్రైవేట్ వ్యక్తుల ప్రలోభాలకు తలోగ్గినట్టు తహశీల్దార్ వ్యవహారంపై అనుమానంగా ఉందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి భూమి అగ్రిమెంట్లలో జరుగుతున్న అవకతవకలపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నట్లు నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. భాధిత నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, కార్యదర్శి వడ్ల రాజు ఆర్డివోకు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



# సింగరేణి కళాకారునికి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం ఓసీపీ.3 ప్రాజెక్టు ఈపి ఆపరేటర్, కళాకారుడు కళాకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొమ్మక వెంకటేశ్వర్లు ను, మాల సంఘం సభ్యులు గురువారం ఆత్మీయంగా సన్మానించారు. ఉదయం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ను, సంఘం సభ్యులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, నాయకులు మాలెం మధు, దేవ వెంకటేశం, నంది నాగేష్, నూకల మొండి, పిట్టల వెంకటి, ఎరుకల లింగమూర్తి, లింగయ్య, జూపాక పోశం, ఆనంద్, పడమండ్ల శ్రీహరి, కొండ కుమార్, దాసరి రామస్వామి, దాసరి రమేష్, జన విజ్ఞాన పరిషత్ నాయకులు ఎరుకల లక్ష్మణరావు, సంఘ సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు ఏర్పాటు చేయించిన ఆలయ ఫౌండేషన్

**ముత్తారం.ఆగష్టు.21.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్ష లక్ష్మికి ఆలయ ఫౌండేషన్ వారు కృత్రిమ కాలు ఏర్పాటు చేశారు. లక్ష్మి కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు ఎడమ కాలు కోల్పోయింది. కృత్రిమ కాలు పెట్టుకునే స్థోమత లేకపోవడంతో ఆలయ ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున ను లక్ష్మి కుటుంబ సభ్యులు సంప్రదించారు. ఈ విషయాన్ని నాగార్జున ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి ఈ విషయాన్ని తెలుపగా స్పందించిన ఆయన హైదరాబాద్ లోని భగవాన్ మహావీర్ వికలాంగు సంస్థాన్ వారి సహకారంతో బుధవారం కృత్రిమ కాలును ఉచితంగా ఏర్పాటు చేశారు.మానవతా దృక్పథంతో సహాయం చేసిన ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐఏఎస్ అధికారి పి. నరహరి కి పర్ష లక్ష్మి,వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**ముత్తారం.ఆగష్టు.21.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్సై గోపతి నరేష్ అన్ని మతాల వ్యక్తులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి, మిలాద్ పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,హరీష్ రావు,రమేష్, జబ్బర్, షరీఫ్, కాజమియా, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు గౌరవ డాక్టరేట్

**- ఘనంగా సన్మానించిన ఆలయ ఫౌండేషన్**



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** కృషి, పట్టుదల, నిరంతర శ్రమ, కఠోర సాధన, లక్ష్యం సాధించాలన్న కసి అతన్ని ఈరోజు ఉన్నత స్థానంలో నిలబెట్టింది. జీవితంలో విజయం సాధించాలన్న అతని పట్టుదల ముందు పేదరికం తలవంచింది. అడుగడుగునా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయకుండా, కష్టాలను కన్నీళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న ఇతని పేరు గట్టయ్య అలియాస్ గణేష్. గోదావరిఖని పట్టణానికి చెందిన సిలివేరు గణేష్ ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ మరియు ఇస్రో చైర్మన్ నారాయణ మరియు వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ చేతులమీదుగా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో అరుదైన డాక్టరేట్ పట్టాను అందుకున్న సందర్భంగా మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి ఆదేశానుసారం ఆలయ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ గణేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ... అట్టడుగు స్థాయి నుండి డాక్టరేట్ పట్టా పొందే స్థాయికి ఎదగడం చాలా ఆనందం కలిగించిందని ఈ ఆనందం వెనుక కన్నీటి గాథలు ఎన్నో ఉన్నాయని అయినా ఏనాడు వాటికి తలవంచక అధిగమించుకుంటూ రావడం వల్ల సమాజంలో నేడు గుర్తింపు దక్కిందన్నారు. పేదరికం సాకుతో యువతరం విద్యను వదిలి పెట్టకూడదు అన్నారు. విద్యతో ఏదైనా సాధించగలం అన్న దృఢసంకల్పంతో ముందుకు సాగితే విజయం తప్పక లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, రామంచ తిరుపతి, కొలుగూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ గ్రామంలో కాబోయే సర్పంచ్ ఎవరు..?

- మర్రిగూడ గ్రామ ప్రజల చూపు ఏ నాయకుని వైపు..?
- అధిష్టానం నలుగురిలో ఆ ఒక్క వ్యక్తిపై ఎందుకు అంత దృష్టి పెడుతుందిలి
- ది క్రైమ్ న్యూస్ సర్వే ప్రకారం అందిస్తున్న ప్రత్యేక కథనం



**మర్రిగూడ (ది క్రైమ్ న్యూస్ ):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం లో మర్రిగూడ గ్రామపంచాయతీలో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో ఆ నలుగురు అభ్యర్థుల పేరు బలంగా వినబడుతుంది. ప్రజల గుండెల్లో ఉన్న నాయకులు ఎవరో తెలుసుకుందాం. గత పది సంవత్సరాల నుంచి పరిపాలించిన భారత రాష్ట్ర సమితి ఒక వైపు ప్రస్తుతం పరిపాలిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఒకవైపు. కొత్తగా అభ్యర్థిని బరిలోకి దింపి గెలిపించుకోవాలని భారతీయ జనతా పార్టీ ఒకవైపు బీసీ వాదంతో ఒక వ్యక్తి బరిలో ఉన్నట్టు తెలుస్తుంది. దీంట్లో నెగ్గది ఎవరు నిలిచేది ఎవరు రేపు ది క్రైస్ట్ అందిస్తున్న ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

## ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పనిచేయాలి

- ప్రజా సంఘాల కార్యాలయం ప్రారంభం
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య



**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** మంథనిలో అంబేద్కర్ చౌరస్తాలో ఉడిపి హెూటల్ పైన ప్రజాసంఘాల కార్యాలయాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంఘాల కార్యాలయం ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రచార ఉద్యమ కేంద్రంగా పనిచేయాలని అన్నారు. కార్యాలయం కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా విద్యార్థి యువజన కార్మిక కర్షక రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడి మంథనిలో ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోరింకుల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు, రవి, నాయకులు నక్క శేఖర్, వివేక్, రాజన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు





**ధర్మపురి, ఆగస్టు 21, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం, పురుష సూక్తం తో మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు మధు శంకర్ శర్మ, తాడూరి బలరాం శర్మ, జనుమంచి రాములు శర్మ, కొరిడే శంకర శర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, పెండ్యాల బాలకృష్ణ శర్మ, కశజ్జుల చిరంజీవి శర్మ, పెండ్యాల మహేందర్ శర్మ, కాసర్ల వెంకటరమణ శర్మ, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు ద్యావళ్ల సాయి శర్మ, విశ్వనాథ శర్మ, బొజ్జ సంపత్ కుమార్ శర్మ, రాజగోపాల్ శర్మ, సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

- మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత



**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** గర్భిణీలు బాల్ంతలు శిశువులు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి డబ్ల్యూ ఓ వేణుగోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించడం జరిగింది. మూడు రోజులపాటు ఈ క్యాంపును శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పుష్పలత తెలిపారు. ఇందులో ఫేస్ రీ గ్నైజేషన్ ఆధార్ కార్డు అప్డేట్ లేనివారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు మహిళలు బాలంచలు, చిన్నారి లను ఈ ఆధార్ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్యాల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

## ● వరంగల్ బహిరంగ సభ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ



**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో 24 ఆగస్టు న అంబేద్కర్ భవన్, వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం మంథని మండల కేంద్రం లోని అంబేద్కర్ స్తూపం వద్ద కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న హాజరై మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ మాట్లాడుతూ 1/70యాక్ట్, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టం,గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. సిపిఎం మండల భాద్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 24వ తేదీ అంబేద్కర్ భవన్, హనుమకొండలో(వరంగల్) ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలబాటియా ,రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్ ,అదేవిధంగా పౌర హక్కుల సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ నారాయణరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొ: డి నరసింహారెడ్డి, ప్రో: కే వెంకట్ నారాయణ (రేటడ్),కే ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్ అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీల నాయకులు జాన్ వెస్లీ, చలపతిరావు, కూనమునేని సాంబశివరావు, పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె విశ్వనాథ్ పాటు దేశంలో ఉన్న హక్కుల సంఘాల నాయకులు పాల్గొంటారు కావున మంథని పరిసర ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు,మహిళా దళిత సంఘాల అందరు కూడా పాల్గొని ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వేదిక జిల్లా కో కన్వీనర్లు గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు, ప్రజా సంఘాల నాయకులు పోరెడ్డి వెంకన్న,తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు గోగుల రాజిరెడ్డి, బీసీ నాయకులు ఆకుల రాజబాబు, దళిత నాయకులు కన్నూరి తిరుపతి, కన్నూరి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపు కేంద్రంగా తురకల మద్దికుంట బోర్ల గుట్ట

● రాత్రింబవళ్లు యదేచ్ఛగా మట్టి తరలిస్తున్న అక్రమార్కులు ● ఎట్టకేలకు రెండు జెసిబిలను సీజ్ చేసిన మైనింగ్ శాఖ అధికారులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలంలోని తురకల మద్దికుంట గ్రామ శివారు లోని ఏనా బోర్లగుట్ట అక్రమ మట్టి తరలింపు కేంద్రంగా మారింది. ధనార్ధన ధ్యేయంగా అక్రమార్కులు రాత్రింబవళ్లు యదేచ్ఛగా జెసిబి లతో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. అక్రమ పరిమిట్ల పేరుతో అడ్డు అదుపు లేకుండా గుట్టలను చెరబట్టి మట్టిని తరలిస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలను బేఖతార్ చేస్తూ అక్రమార్కులు రాత్రింబవళ్లు మట్టి మొరాన్ని పెద్దపల్లి పట్టణంలోని నూతన వెంచర్లకు, గృహాలకు తరలిస్తున్న సంబంధిత శాఖల అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ మట్టి దందా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తురకల మద్దికుంట గ్రామానికి చెందిన కొందరు గ్రూపులుగా ఏర్పడి అక్రమ మట్టి రవాణాను వృత్తిగా ఎంచుకొని మట్టి దందాను కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఓవర్గంపై మరో వర్గం వారు విమర్శలు చేసుకుంటూ మట్టి దందా మాత్రం ఆపడం లేదని మేం ఫలానా అని ఒకరు, మేం ఫలానా అని మరొకరు రాజకీయ నాయకుల పేరు చెప్పుకొని అక్రమ మట్టి దందాను కొనసాగిస్తున్నారని మట్టి దందా చేస్తున్న అక్రమార్కులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అక్రమ మొరం తరలింపులో రెండు జెసిబి వాహనాల సీజ్ :** అక్రమ మట్టి మొరం తరలింపులో ఎట్టకేలకు మైనింగ్ అధికారులు రెండు జెసిబి వాహనాలను సీజ్ చేశారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని ఏనా బోర్ల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్క సమాచారం అందుకున్న మైనింగ్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకోగానే మొరం తరలించే వ్యక్తులు జెసిబిలను వదిలేసి పరారు కాగా, మట్టి తరలింపు చేస్తున్న జెసిబి వాహనాలపై అధికారులు ఆరా తీయగా, గత్యంతరం లేక అక్కడకు వచ్చిన జెసిబి వాహనాల యజమానులు జెసిబి లో డీజిల్ లేదు అంటూ అధికారులకు రెండు గంటలసేపు చుక్కలు చూపించారు. నానా తంటాలు పడిన అధికారులు చివరికి రెండు జెసిబిలను సీజ్ చేసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అక్రమ మట్టి మొరం మాఫియా కు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మహంకాళి నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్పల్లి ఆగస్టు 21 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డు పై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. కాలనీ లో రోడ్డు పై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతినగర్ నుండి నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరం అవుతుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్ల పై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సూన్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్యలు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, తమకు గాని, తమ కార్యాలయంలో గాని సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలిపారు. కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# షాపుల బంద్‌ను విజయవంతం చేయాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణ పరిసర ప్రాంత వ్యాపారస్తులు 22 శుక్రవారంన మార్వాడీ వ్యాపారస్తులు గోబ్యాక్ అను అంశంపై తొర్రూరు మొబైల్ యూనియన్ స్వచ్ఛంధంగా బంద్ చేయుటకు నిర్ణయించినారు. మన పరిసర ప్రాంతాలలో మార్వాడీలు దినదినాభివృద్ధి చెందుతూ అన్ని రకాల వ్యాపారాలు చెస్తూ నాణ్యత లేని నాసిరకం వస్తువులు అమ్ముతూ జీరో, దందా నడుపుతూ నాసిరకం వస్తువులతో వ్యాపారాన్ని నడిపిస్తూ ఆర్థికంగా బలపడి, తెలంగాణ ప్రజల సంస్కృతిని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తూ తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించకుండా తమ వ్యాపారాలలో మార్వాడీలకు మాత్రమే చోటిస్తూ తెలంగాణ ప్రజలను తెలంగాణ సంస్కృతిని మనోభావాలను దెబ్బతీస్తున్న మార్వాడీలను మార్వాడి వ్యాపారాలను ప్రభుత్వం తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని హైదరాబాదులో దాడి చేసిన మార్వాడిలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తెలంగాణ ప్రజలు చేస్తున్న, మోసపూరిత వ్యాపారాలకు తెలంగాణ ప్రజలకు బలికావద్దని మన ప్రాంత వ్యాపారాలలోనే కొనుగోలు చేయాలని ప్రజలకు తెలియజేశారు, ఈకార్యక్రమంలో శ్రీకాంత్, కృష్ణ, రాజ్ కుమార్, ప్రవీణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి,ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని సబ్ స్టేషన్ నుండి అడ్రియాల పోచమ్మ ఆలయం వరకు ఓవర్ద్ లైన్ పక్క నుండి రోడ్డు వేయడం, త్రీ సీమ్ పంచ్ ఎంట్రీ వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయడం, మొక్కలను నాటడం, ఓసిపి-వన్, సి.హెచ్.పి క్యాంటీన్ భవనం మరమ్మతులు చేయడం, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గదిని నిర్మించడం, సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సీలింగ్, ఏ.సి లను మరమ్మతులు చేయడం, డైనింగ్ హాల్ లో సీలింగ్ చేయడం, చెట్ల పొదలను తొలగించి పూల మొక్కలు నాటడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ప్రవేశ ద్వారం వద్ద నీరు ఆగకుండా చేయడం, యోగా కేంద్రం చుట్టూ ఉన్న చెట్ల పొదలను తొలగించడం, ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ లో మహిళా ఉద్యోగులకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, ఫిజియోథెరపీ పరికరాలను అమర్చడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, కోల్ కారిడార్ రోడ్డును ఓసిపి-వన్ సైలో బంకర్ వరకు విస్తరించడం, సెంటినరీ కాలనీ తెలంగాణ సెంటర్ వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మించడం, హౌస్ బిల్డింగ్ లోన్ రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు త్వరగా ఇవ్వాలని, సెంటినరీ కాలనీ జోన్-వన్, కృష్ణానగర్ కాలనీ మధ్య గల ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటు చేయడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, పరిపూర్ణ చారి, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, కె.జనార్ధన్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయ్ భాస్కర్, కళ్యాణ్ చక్రవర్తి, నాగేశ్వర రావు, పాపయ్య, షబ్బీరుద్దీన్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరాడుతుంది

## ◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి. నాగయ్య

**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంథని మండలంలోని సూరయ్యపల్లి కాకర్లపల్లి గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పరిశీలించి అక్కడనుండి కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి గ్రామంలో సభ నిర్వహించడం జరిగింది. ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సిపిఎం బృందానికి అందజేయడం జరిగింది. అనంతరం మంథని కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయాన్ని కామ్రేడ్ నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముదిరాజు కుటుంబాలు ఉంటున్నాయని వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని అన్నారు ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. గత్యంతరం లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలా సమస్యలను ప్రజలు సిపిఎం బృందానికి మొరపెట్టుకున్నారని కొత్త పింఛన్లు ఇవ్వాలని పింఛన్లను పెంచాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గ్యాస్ బిల్లులు అందించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం విడుదల చేయాలని ఇంకా గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, బాబు, రవి, నక్క శేఖర్, వివేక్, రాజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతాపార్టీ( బీజేపీ )సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సొడ రమేష్ ప్రకటించారు.పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్ కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.తొర్రూరు పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూరు భాగ్ (డివిజన్ )కో కన్వీనర్‌గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్‌గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్‌గా భాధ్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమం లో ముందుండి పోరాటం సాగించాడు. 2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా, 2015 నుండి 2019 వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులు గా, 2019 నుండి 2025 వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా భాధ్యతలు విజయవంతం నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడుగా భాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడు గా భాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు సొడ రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి ,కేవీఎల్ఎన్ రెడ్డి , విద్యాసాగర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.బీజేపి పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్టపడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# కల్వచర్లలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం

**- ఈనెల 23న ఉత్సవం, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష వేడుకలో భాగం - శ్రీ సత్య సాయి పల్లకి సేవ, గాయత్రి కర్పూర హెూమం, కుంకుమ పూజ, వేద పారాయణం, అష్టోత్తరం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు - గ్రామ సేవకులకు చిరు సత్కారం**

**- నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేత**

**- 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్**





**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామోత్సవంలో భాగంగా ఆగస్టు 23 శనివారం రోజున మధ్యాహ్నం నుండి కల్వచర్ల గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం వేడుకను నిర్వహిస్తున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ వేడుకలో మొదట కల్వచర్ల బస్టాండ్ నుండి శివాలయం వరకు స్వామివారి పల్లకీ సేవ వేడుక అనంతరం శివాలయంలో భక్తులచే శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హెూమం, స్త్రీ మూర్ధులచే కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, శ్రీ సత్యసాయి అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమములు నిర్వహణ, అనంతరం గ్రామ సేవకులైన పారిశుధ్య, ఆశా కార్మికులకు, వైద్య సేవకులకు చిరు సత్కారం. భీమరథ శాంతి, కన్వీనర్ సందేశం, మంగళ హారతి, మహా ప్రసాదం పంపిణి. నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసే ఇంటింటా సాయి-ప్రతిఇంటా సాయి మొదలగు కార్యక్రమములు జరుగునని అందరు హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

# ప్రజా సేవే లక్ష్యం ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య



**రామగిరి,ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** కష్టసుఖాల్లో ప్రజలతో మమేకమై వారి పాలు పంచుకుంటూ, గ్రామ ప్రజల సమస్యలను తీర్చడమే తమ ప్రధాన ధ్యేయమని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు తెలిపారు. గ్రామంలోని రాంనగర్‌లో బోరు స్టాటర్ పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు లావణ్యను సంప్రదించగా, వెంటనే స్పందించి స్టాటర్ బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ "ఏ రాత్రైనా, పగలైనా ప్రజలకు అవసరం వచ్చినప్పుడు తోడుగా ఉండటం మా బాధ్యత. గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యం" అని అన్నారు.గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరుతూ, ప్రజల బాగోగుల కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమానికి హాజరైన గ్రామస్థులు, సమస్యను వెంటనే పరిష్కరించినందుకు లావణ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బోనాల పండగ వేడుకలు



**గుండాల ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** గుండాల మండలకేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో పోచమ్మ మారెమ్మ అమ్మవార్లకు బోనాల పండుగను గ్రామస్తులు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఎడ్ల బండ్లను తిప్పుతూ ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.

# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్దతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

## స్పోర్ట్స్



ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి.అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.



## ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై..

ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,"ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను." అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,"పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.

## స్వార్థంగా ఆడితేనే టీమ్‌లో చోటు!

### భారత సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్

ఆసియా కప్ 2025 కోసం భారత టీ20 జట్టులో స్టార్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌లను చేర్చకపోవడం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నిర్ణయంపై భారత సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ సెలక్షన్ కమిటీపై తీవ్రంగా మండిపడ్డారు. జట్టు కోసం ఆడే ఆటగాళ్లకు ఇదేనా గతి? ఇకపై వారు స్వార్థంగా ఆడాలని భావిస్తారని అశ్విన్ విమర్శలు గుప్పించారు.అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌లను జట్టు నుంచి తొలగించడంపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. "జట్టును ఎంపిక చేయడం చాలా కష్టమైన పని, కొంతమందిని తప్పించాల్సి ఉంటుంది. కానీ యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ విషయంలో జరిగింది చాలా బాధాకరం. ఇది అన్యాయం" అని అశ్విన్ అన్నారు. "యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లు చాలా అరుదుగా దొరుకుతారు. వారు తమ వ్యక్తిగత రికార్డుల కోసం కాకుండా, జట్టు కోసం, జట్టు స్ట్రైక్ రేట్ కోసం ఆడతారు. అలాంటి ఆటగాళ్లను మీరు జట్టు నుండి తొలగిస్తే, అది వారికి తప్పుడు సంకేతాలు పంపుతుంది" అని అశ్విన్ పేర్కొన్నారు. ఈ వివాదంపై అశ్విన్ చేసిన ఓ వ్యాఖ్య పెద్ద చర్చకు దారితీసింది. "ఒకవేళ నేను యశస్వి జైస్వాల్ లేదా శ్రేయస్ అయ్యర్‌లా ఉండి ఉంటే, నేను మళ్లీ ఇలాంటి రిస్క్ తీసుకోను. నా సగటును పెంచుకోవడానికి, జట్టులో నా స్థానాన్ని నిలబెట్టుకోవడానికి నా కోసం ఆడటం మొదలుపెడతాను" అని అశ్విన్ ఘాటుగా చెప్పారు. జట్టు ప్రయోజనాల కోసం దూకుడుగా ఆడి ఔటయ్యే ఆటగాళ్లను పక్కన పెట్టడం, వారిని స్వార్థంగా ఆడేలా ప్రోత్సహిస్తుందని రవిచంద్రన్ అశ్విన్ ప్రధానంగా ఆరోపించారు. కాగా.. శుభ్‌మన్ గిల్ స్వార్థంగా ఆడతాడని చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. అయినప్పటికీ అతడికి భారత జట్టు వైస్-కెప్టెన్సీ లభించింది. గత 2025 ఐపీఎల్ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 604 పరుగులు చేసి, పంజాబ్ కింగ్స్ జట్టును 11 సంవత్సరాల తర్వాత ఫైనల్‌కు చేర్చారు. అలాగే, యశస్వి జైస్వాల్ 14 మ్యాచ్‌లలో 559 పరుగులు చేశారు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో కూడా జైస్వాల్ 164 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌ను కలిగి ఉన్నారు. ఇంత అద్భుతంగా రాణించిన తర్వాత కూడా యశస్వి జైస్వాల్‌కు రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో మాత్రమే చోటు దక్కింది. శ్రేయస్ అయ్యర్‌ను పూర్తిగా పక్కన పెట్టారు. శ్రేయస్‌కు కనీసం రిజర్వ్ ప్లేయర్‌గా కూడా అవకాశం లభించలేదు.సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ ఈ విషయంపై స్పందిస్తూ, "అభిషేక్ శర్మ బౌలింగ్ కూడా చేయగలడు కాబట్టి జైస్వాల్‌కు బదులుగా అతడిని ఎంపిక చేశారు. శ్రేయస్ అయ్యర్‌ను ఏ ఆటగాడికి బదులుగా చేర్చాలి? ఇది అతని తప్పు కాదు, మా తప్పు కూడా కాదు" అని చెప్పారు.



## ఉత్తమ ఓపెనర్ గా ఇద్దరిలో ఎవరు?

సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్ కోసం భారత జట్టును మంగళవారం ప్రకటించారు. గిల్ చాలా కాలం తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. తిరిగి రావడంతో పాటు గిల్ ను జట్టుకు వైస్ కెప్టెన్ గా కూడా నియమించారు. అదే సమయంలో, భారత జట్టు తరఫున చాలా కాలంగా ఓపెనింగ్ చేస్తున్న సంజు శాంసన్ పేరు కూడా జట్టులో ఉంది. గిల్ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్‌ను ఓపెనింగ్ స్థానం తప్పించి వేరే డౌన్‌లో పంపిస్తారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గణాంకాల ప్రకారం చూస్తే, టీ20 ఇంటర్నేషనల్ లో ఎవరు ఉత్తమ ఓపెనర్ గా నిలిచారో గత గణంకాలను ఓసారి చూద్దాం.గిల్ ఇప్పటివరకు భారత్ తరఫున 21 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో గిల్ 30.42 సగటుతో 578 పరుగులు చేశాడు. గిల్ స్ట్రైక్ రేట్ టీ20లో 139.28గా ఉంది. గిల్ ఇప్పటివరకు 3 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. గిల్ అత్యధిక స్కోరు 126 పరుగులు.గత కొంతకాలంగా సామ్సన్ టీ20 జట్టులో భారత్ తరఫున ఓపెనింగ్ చేస్తున్నాడు. శాంసన్ ఇప్పటివరకు భారత్ తరఫున 17 టీ20 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ చేశాడు. ఈ సమయంలో శాంసన్ 32.63 సగటుతో 522 పరుగులు చేశాడు. శాంసన్ 178.77 స్ట్రైక్ రేట్ ను కలిగి ఉన్నాడు. అదే సమయంలో శాంసన్ మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సాధించాడు.చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంసన్ ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోవచ్చని ఊహాగానాలకు తెరలేపారు. అగర్కర్ మాట్లాడుతూ, "గిల్, జైస్వాల్ అందుబాటులో లేనందున శాంసన్ ఓపెనింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయడానికి గిల్, శాంసన్ ఇద్దరూ మంచి ఆప్షన్‌లు. దుబాయ్ చేరుకున్న తర్వాత కెప్టెన్, కోచ్ నిర్ణయం తీసుకుంటారు." అని అన్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. భారత జట్టు తన తొలి మ్యాచ్ ను సెప్టెంబర్ 10న ఆడనుంది. అక్కడ యూఏఈతో తలపడనుంది. 2025 ఆసియా కప్ కోసం భారత జట్టు- సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.

## ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి

### భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు.భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు.ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది.

## శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

### పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది

### పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ



ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు.ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం.కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు.భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు.ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.



## ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్ర.. ఈ ఒక్కటి ట్రై చెయ్యండి!

వంటింట్లో వెల్లుల్లిని చాలా ప్రధానంగా భావిస్తాము. నిత్యం మనం చేసే వంటలలో కూడా వెల్లుల్లి పాత్ర చాలా ఉంటుంది. వెల్లుల్లిలో మన శరీరానికి ఆరోగ్యాన్నిచ్చే అనేక మంచి గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా వెల్లుల్లి నిద్రలేమి లక్షణాలను తగ్గించడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. ఇటీవల జరిగిన అధ్యయనాలు వెల్లుల్లి యొక్క సహజ సమ్మేళనాలు నిద్ర నాణ్యతను మెరుగుపరచగలవని సూచిస్తున్నాయి. నిద్ర సమస్యలతో బాధపడుతున్న అనేక మంది వెల్లుల్లి తో నిద్రలో మెరుగుదలను చూసినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి ప్రయోజనాలు వెల్లుల్లిలో విటమిన్లు మాంగనీస్, మరియు కాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు %జు, ఖ% వంటి అనేక ఖనిజాలు ఉంటాయి. ఇది కాకుండా, వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వెల్లుల్లిలో అలిసిన్ ఉంటుంది. ఇది వ్యాధినిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. వెల్లుల్లితో నిద్ర నాణ్యత.. అధ్యయన ఫలితాలు ఈ లక్షణాలు నిద్రలేమికి సాధారణ కారణాలైన ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడవచ్చు. అదనంగా, వెల్లుల్లి యొక్క యాంటీఆక్సిడెంట్లు మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించగలవు, ఇది మెరుగైన నిద్రని ఇస్తుంది. అధ్యయనం ప్రకారం నిద్ర వ్యవధి మరియు నాణ్యతను మెరుగుపరచడంలో వెల్లుల్లి గణనీయమైన పాత్రను కలిగి ఉంది. రాత్రివేళ ఆహారంలో వెల్లుల్లిని చేర్చిన తర్వాత నిద్రపోయేవారు తక్కువ అంతరాయాలతో ఎక్కువ సేపు నిద్ర పోయారు. రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లి మంచి నిద్రనిస్తుంది కనుక వెల్లుల్లి మన నిద్రకు దోహదం చేసే గొప్ప గుణాలు కలిగి ఉందని నమ్మవచ్చనే అభిప్రాయం ఉంది. రోజువారీ భోజనాలలో వెల్లుల్లిని చేర్చడం మంచిది. మన ఆరోగ్యానికి ఇది ఒక ఖర్చు తక్కువ విధానం. ఇది వివిధ వంటకాలలో వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. ఆహారంలో భాగంగా దీనిని తీసుకోవడం నిద్రకు మాత్రమే కాదు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది.ఏది ఏమైనా రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లిని తీసుకోవడం మంచి నిద్రకు దోహదం చేస్తుందని అధ్యయనం నిద్రలేమితో బాధపడే వారికి ఒక మంచి శుభవార్త చెప్పినట్టే భావించాలి.

# డయాబెటిస్ పేషెంట్స్ రాగిజావ ఎక్కువగా తాగుతున్నారా?



డయాబెటిస్.. ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రతి పదిమందిలో ఐదుగురు డయాబెటిస్ బాధితులు ఉంటున్నారంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. డయాబెటిస్‌ను పట్టించుకోకపోతే మనకు తెలియకుండానే మన ప్రాణాలను హరిస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు మందులు తీసుకోవడంతో పాటు ముఖ్యంగా లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవడం చాలా అవసరం. అన్నానికి బదులుగా రాగిజావ తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం, యోగ సాధన చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజు ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం ఎంతో అవసరం. ఇక్కడ డయాబెటిస్ తో బాధపడేవారు డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవడం కోసం చాలామంది అన్నానికి బదులుగా రాగిజావ ను తీసుకుంటున్నారు. రాగి జావతో డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా? అయితే రాగిజావ ని తీసుకోవడం మంచిదేనా? రాగి జావతో డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.రాగులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అంతేకాదు తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. అటువంటి రాగులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి. రాగులలో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మందగిస్తుంది. మధుమేహం ఉన్నవారికి ఇది మేలు చేస్తుందా? ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరగడానికి సహాయపడుతుంది. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. ఇక్కడ చెక్కర స్థాయిలను వేగంగా రాగులు పెంచకపోవడం వల్ల, మధుమేహం ఉన్నవారు నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. అయితే రాగిజావ ని తీసుకోవడంలో ఒక ప్రమాదం కూడా ఉంది. రాగి జావను మితంగా తీసుకుంటే అది మన బ్లడ్ షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది. మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే డేంజర్ రాగి జావ ని తీసుకుంటే ఏమి కాదు అన్న ఉద్దేశంతో దానిని మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే మళ్లీ అది మన బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడానికి కారణమవుతుంది. పచ్చ జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఒంద్రు కొర్రలు వంటి వాటితో పోల్చి చూస్తే రాగులు కాస్త త్వరగా షుగర్ లెవెల్స్ పెంచుతాయని చెప్పవచ్చు. రాగిజావ తీసుకోవాలంటే ఇలా చెయ్యండి కాబట్టి రాగిజావ ని తీసుకోవాలనుకునే వారు మితంగా తీసుకుంటే మంచిది. మీ ఆహారంలో మీరు రాగిజావ ను చేర్చాలి అనుకుంటే, మీ డయాబెటిస్ కు సంబంధించి చికిత్స తీసుకుంటున్న వైద్య నిపుణులతో సంప్రదించి ఆయన సూచన మేరకు తీసుకోవడం మంచిది.

# ఫేస్ క్రీములు అవసరం లేదు, ఈ నీళ్ల ఉంటే చాలు..
# మిలమిలా మెరిసిపోతారు అంతే!





చాలా మందికి మండే ఎండలో అందంగా కనిపించాలనే కోరిక ఉంటుంది. అందుకోసం చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. క్రీములు అని, పేస్ ప్యాక్ అని ఏదేదో ప్రయత్నిస్తుంటారు. కానీ అవేమి సరైన ఫలితాలు ఇవ్వక అందరూ నిరాశకు గురవుతుంటారు. అయితే ఎవరైతే అందం మీద ఎక్కువగా ఆశ ఉంటుందో, అందంగా కనిపించాలనే కోరిక ఉంటుందో వారు రోజ్ వాటర్ వినియోగిస్తే చాలా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ రోజ్ వాటర్ వలన ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి? దానిని ఎలా ఉపయోగించాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. టోనర్: రోజ్ వాటర్ ఒక అద్భుతమైన టోనర్. ఇది చర్మ రంధ్రాలను శు భ్రపరచడానికి, చర్మం %జూ౦% స్థాయిని సమతుల్యం చేయడానికి, చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. సైలెంట్ హార్ట్ ఎటాక్..నొప్పి లేకుండానే చంపేస్తది..మీ గుండె భద్రమో కాదో ఇలా తెలుసుకోండి మాయిశ్చరైజర్: రోజ్ వాటర్ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది పొడి చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎప్పుడూ తాజాగా, తేమగా కనిపిస్తూ ఉంటుంది. మొటిమలు మరియు మచ్చలు: రోజ్ వాటర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపు: రోజ్ వాటర్ కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. సన్ బర్న్ మరియు చర్మం చికాకు: రోజ్ వాటర్ సన్ బర్న్, చర్మం చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సంరక్షణ కోసం జుట్టు కండీషనర్: రోజ్ వాటర్ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చుండ్రు నివారణ: రోజ్ వాటర్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రును తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు పెరుగుదల: రోజ్ వాటర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఇడ్లీ,దోశ కాదు..మన పూర్వీకులు పొద్దున్నే తిన్నది ఇదే..కొండలను ఢీకొట్టే శక్తి..ఎలా చేసుకోవాలంటే 00:00 రోజ్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. తలనొప్పి ఉపశమనం: రోజ్ వాటర్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరచడం: రోజ్ వాటర్ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడం: రోజ్ వాటర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# మార్కెట్

## మైక్రోసాఫ్ట్‌లో ఇజ్రాయెల్ అలజడి..

### 18 మంది ఉద్యోగులు అరెస్ట్

హమాస్ అంతమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టిస్తోంది. వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, ఈ దాడులు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు ఇబ్బందికరంగా మారాయి. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం పాల్పడుతున్న దారుణాలపై అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు ఇటీవలే నిరసనకు దిగారు. కంపెనీ రూపొందించిన టెక్నాలజీని ఉపయోగించి ఇజ్రాయెల్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇజ్రాయెల్ సైన్యంతో ఉన్న సాంకేతిక సంబంధాలకు ముగింపు పలకాలని మైక్రోసాఫ్ట్‌ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనలతో అప్రమత్తమైన సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దాదాపు 18 మంది మైక్రోసాఫ్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో కార్యకలాపాలు నిర్వహించడానికి, పాలస్తీనియన్లపై నిఘా కోసం తమ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించడాన్ని నిరసిస్తూ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. వాషింగ్టన్‌లోని రెడ్‌మండ్‌లోని కంపెనీ తూర్పు క్యాంపస్‌ను ఉద్యోగులు చుట్టుముట్టి నిరసన తెలిపారు. సంస్థ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న రెడ్‌మండ్ పోలీసులు ఆగస్టు 20న మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో ఆందోళన చేస్తున్న 18 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో మైక్రోసాఫ్ట్ ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఉన్నట్లు తెలిసింది.



# జీఎస్టీలో ఇకపై రెండు స్లాబులే..

### కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం




వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ మేరకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది. జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం తాజాగా ఆమోదం తెలిపింది. ఆల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.

ప్రజలకు లాభమెంత? ఇప్పుడున్న జీఎస్టీ స్లాబుల్లో 18 శాతం చాలా కీలకం. జీఎస్టీ వసూళ్లలో ఈ ఒక్క స్లాబు నుంచి వచ్చే ఆదాయం వాటానే 65 శాతంగా ఉన్నది. జీఎస్టీ 2.0లో ఈ స్లాబును యథాతథంగానే ఉంచుతుండటం గమనార్హం. అంటే ప్రస్తుతం ఈ స్లాబులో ఉన్న వస్తూత్పత్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు వస్తున్న ఆదాయానికి ఢోకా లేదన్నమాట. ఫలితంగా వాటి వినియోగదారులకు ఇకపైనా ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎంతకు కొంటున్నారో.. కొత్త జీఎస్టీ విధానంలోనూ వాటి కోసం అంతే చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మోదీ సర్కారు గొప్పగా జనాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించబోతున్నామని, దీపావళి కానుక అంటూ ఊదరగొడుతుండటం అంతా ఉత్తదే. మెజారిటీ వినియోగదారులకు జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల ఒనగూరుతున్నదేమీ లేదన్నది తేటతెల్లమైపోయింది. అలాగే ప్రస్తుతం పేద, మధ్య తరగతి వర్గాలు కొంటున్న 5 శాతం స్లాబులోని వస్తూత్పత్తులపై పన్ను భారం అలాగే ఉంటుంది. ఇక పొగాకు, ఆన్‌లైన్ గేమింగ్స్, లగ్జరీ బైకులు, కార్లు ఇతర వస్తూత్పత్తులపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ ఉండనే ఉంటున్నది. దీంతో కొత్త జీఎస్టీ విధానం వచ్చి పన్ను స్లాబులు తగ్గినా మొత్తం పన్ను భారం మాత్రం ఇప్పుడున్నట్టుగానే ఆయా కొనుగోలుదారులపై 88 శాతంగానే ఉంటుందన్న అంచనాలున్నాయి. దీంతో 12 శాతం, 28 శాతం స్లాబులను తీసేయడం వల్ల నష్టపోతున్న ఆదాయం అంతంత మాత్రమేనని పలువురు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. నిజానికి జీఎస్టీ వసూళ్లలో ఇప్పుడు 12 శాతం స్లాబు ద్వారా 5 శాతం, 28 శాతం స్లాబు ద్వారా 11 శాతం ఆదాయమే వస్తున్నది. ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ స్లాబుల తగ్గింపు జిమ్మిక్కులకు ఈ లెక్కలన్నీ నిదర్శనం. అలాగే బంగారం, వజ్రాలు, ఇతర విలువైన రత్నాలపై జీఎస్టీ యథాతథంగానే ఉండనున్నది. దీంతో స్థూలంగా జీఎస్టీ స్లాబుల సవరణతో సగటు సాధారణ వినియోగదారునికి కేంద్రంలోని మోదీ సర్కారు చేకూర్చే లబ్ధి ఏమీ లేదని తేలిపోయింది.

# యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు

## ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ లక్ష్మీశ




విజయవాడ,ఆగస్ట్21 : యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మిూశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు- నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశా) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు- చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటు-వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు- పరీక్ష కేంద్రంలోకి అనుమతించకుండా ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేయాలని, విధ్యుత్ కు ఎటు-వంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటు-వంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ- సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీత,,÷జైన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మిూ నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

**మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం**

**రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి**

**పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు**

**డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ**

**మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు**

**వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన యంత్రి పార్థసారథి**



అమరావతి,ఆగస్ట్21 : మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది.జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు- పొడిగించుకునే వెసులుబాటు- కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

# ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

రాజంపేట,ఆగస్ట్21 : అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రాజంపేట మండలం బాలరాజుపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతిచెందారు. ఊబిలో చిక్కుకుని చనిపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎగువన కురిసిన వర్షాలతో బాలరాజుపల్లి సమీపంలోని చెయ్యేరు నదిలోకి వరదనీరు చేరింది. నదిలో ఈత కొట్టేందుకు అన్నమాచార్య యూనివర్సిటీ-కి చెందిన 8 మంది ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెళ్లారు. మృతులను రాజంపేటకు చెందిన దిలీప్ మణికుమార్ (22), ఒంటిమిట్టకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22), పోరుమామిళ్లకు చెందిన పి.కేశవ (22)గా గుర్తించారు.

# రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

## ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం

అమరావతి,ఆగస్ట్21 : ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశరలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహ లేదన్నారు. గత 14 నెలలుగా రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్షఈఃఈూ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సలభమైన యాక్సిస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నరు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు- చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఎ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మేట్టూరుకు జలకళ



చెన్నై,ఆగస్టు21 : డెల్టా జిల్లాలకు సాగుజలాలను, ప్రజలకు తాగునీటిని అందించే మేట్టూరు జలాశయం ఈ యేడాదిలో ఐదోసారి పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ఆ జలాశయం 16 క్రష్ట్‌గేట్లను తెరచి జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నైరుతి రుతుపవన ప్రభావిత వర్షాల కారణంగా కర్ణాటకలోని కబిని, కృష్ణరాజసాగర్ డ్యాంలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడంతో ఆ డ్యాంల నుంచి విడుదలయ్యే అదనపు జలాలు మేట్టూరు జలాశయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ డ్యాం నుంచి డెల్టా జిల్లాలకు సాగుజలాలను జూన్ 12న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విడుదల చేశారు. ఆ సమయంలో డ్యాంలో ముప్పావుశాతం మేరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఆ తర్వాత జూన్ 29న తొలిసారిగా పూర్తి స్థాయిలో (120 అడుగులు) జలాలతో నిండింది. అటు పిమ్మట జూలై 5న రెండోసారి, జూలై 25న నాలుగోసారి పూర్తిస్థాయిలో నీటిమట్టం నమోదైంది. ఆ తర్వాత రెండువారాలపాటు నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కావేరి నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం భారీగా వర్షాలు కురవడంతో పాటూ కర్ణాటకలోని జలాశయాలలో నీటిమట్టం విపరీతంగా పెరిగింది. దీంతో ఆ డ్యాంల నుంచి భారీ పరిమాణంలో అదనపు జలాలను విడుదల చేయడంతో మేట్టూరు డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మంగళవారం ఈ డ్యాంలో నీటిమట్టం 117.45 అడుగులకు చేరింది. బుధవారం ఉదయం 8గంటలకు నీటిమట్టం 120 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం డ్యాంలోకి 1,08,529 క్యూసెక్కుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి 90 వేల క్యూసెక్కులను చొప్పున జలాలను దిగువకు వదులుతున్నారు. మేట్టూరు డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కావేరి నదిలో ఎవరూ స్నానం చేయకూడదని అధికారులు ఆంక్షలు విధించారు.

# లిక్కర్ కేసులో కీలక పరిణామం

## రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్

అమరావతి,ఆగస్ట్21 : లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటు-ంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు- సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల వివరాలతో నివేదిక

## అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్21 : ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని దెబ్బతిన్న రోడ్ల వివరాలపై నివేదిక రూపొందించాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. రోడ్ బ్రీచెస్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేట్ రోడ్స్, పంచాయితీ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల వివరాలు అడిగిన మంత్రి వాటి లైఫ్ టైమ్ నమోదు చేయాలని సూచించారు. పూర్తి శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. సుమారు 1000 కోట్ల వరకు ఆర్ అండ్ బి శాఖ రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం నాడు ఆర్ అండ్ బి శాఖ పై రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఈఎన్సి జయ భారతి,సి.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఎస్.ఈ ధర్మారెడ్డి పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.అతి కొద్ది రోజుల్లోనే హ్యామ్ విధానం ద్వారా మెరుగైన,నాణ్యమైన రోడ్లు వేసుకోబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసుకొని, ఈ సీజన్ వర్షాలు తగ్గుముఖం పెట్టగానే పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి ప్రణాళిక బద్ధంగా వెళ్తుందని చెప్పారు. ??కేంద్రం నుండి క్లియరెన్స్ రావాల్సిన కఐ ప్రాజెక్ట్స్ పై ఆరా తీసిన మంత్రి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. తాను ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేంద్ర పరిధిలోని ప్రాజెక్ట్స్ పై మాట్లాడానని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తులు కూడా ఇచ్చామని వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి గుర్తు చేశారు. ఖానాపూర్ నుండి బెల్లాం,ఉట్నూర్ నుండి గుడి అత్నూర్ రోడ్ మార్గం పై మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారు.

# నాలా సవరణ నిధులు ఇక పంచాయితీలకే

## పవన్ సూచనకు సిఎం చంద్రబాబు ఆమోదం

అమరావతి,ఆగస్ట్21 : ఏపీ మంత్రివర్గ భేటీలో నాలా చట్టసవరణపై డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ కీలక సూచన చేశారు. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్చేటపుడు లభించే ఆదాయం పంచాయతీలకు అందేలా చూడాలని సూచించారు. తద్వారా పంచాయతీలు బలోపేతం అవుతాయన్నారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. మంచి సూచన చేశారని పవన్‌కు కితాబిచ్చారు. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించే యత్నం

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా ఆయా చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా అమెరికా చెబుతోంది. మేం అగ్రరాజ్యం నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం. ఆ పరిమాణం కూడా పెరిగిందని జైశంకర్ తెలిపారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జైశంకర్.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఫస్ట్ డిప్యూటీ- ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ తదితరులతో భేటీ- అయ్యారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరుదేశాలు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన.. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ ఈ కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకు సాగాలన్నారు.రష్యా నుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా నుంచి చమురు కొనుగోళ్ల వ్యవహారంలో అగ్రరాజ్యం చేస్తున్న వాదనలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా అన్ని చర్యలు తీసుకోవాలని అమెరికా కొన్నేళ్లుగా చెబుతున్నట్లు- గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యం వాదనల వెనుక ఉన్న లాజిక్ విషయంలో గందరగోళంగా ఉన్నట్లు- చెప్పారు. రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న దేశం భారత్ కాదు. చైనా ఆ పని చేస్తోంది. అదేవిధంగా ఎల్ఎన్‌జీని కూడా మేం ఎక్కువగా కొనుగోలు చేయడం లేదు. ఐరోపా సమాఖ్య పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. 2022 తర్వాత రష్యాతో అత్యధిక వాణిజ్య వృద్ధి నమోదైన దేశం కూడా భారత్ కాదు. కొన్ని దక్షిణ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు.

# కర్నాకటకు చెందిన కుటుంబం ఆత్మహత్య

హైదరాబాద్,ఆగస్ట్21 : హైదరాబాద్‌లో దారుణం చోటు-చేసుకుంది. మియాపూర్‌లో ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతులను కర్ణాటక గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన లక్ష్మయ్య (60), వెంకట(55), అనిల్ (32), కవిత (24)గా గుర్తించారు. వీరితోపాటు- ఓ రెండేళ్ల చిన్నారి కూడా మృతి చెందినట్లు- పోలీసులు చెబుతున్నారు. శవాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్‌కు పంపారు.



# దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడింగ్ ఓటీ-టీ- ఎ÷-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.





# అనిల్, చిరు కాంబినేషన్ మూవీ

## మన శివశంకర వరప్రసాద్ గారు.. ఈ పండక్కి వస్తున్నారనే ట్యాగ్

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓసినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ శుక్రవారం మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఈ సినిమా -టైటిల్ ను రిలీజ్ చేయనున్నారు. ఇందుకోసం భారీ ఈవెంట్ ప్లాన్ చేసింది యూనిట్. హైదరాబాద్ లోని ప్రసాద్ ఐమాక్స్ బిగ్ స్క్రీన్ లో ఉదయం 10 గంటలకు భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు. అలాగే ఉదయం 11.25 గంటలకు మెగా 157 -టైటిల్ గ్లిమ్స్ ను కూడా రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమామాకు 'మన శివ శంకర వరప్రసాద్ గారు' టైటిల్ తో 'ఈ పండక్కి వస్తున్నారు' ట్యాగ్ లైన్ ను ఫిక్స్ చేసారు. ఈ చిత్రంలో డ్రిల్ మాస్టర్ గా కనిపిస్తున్న మెగా స్టార్ చిరు తన వింటేజ్ కామెడీ -టైమింగ్ తో అదరగొట్టబోతున్నాడని సమాచారం. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు - అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



# శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.



# విశ్వంభర మరోమారు వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ-విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ-ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.



# హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

## మళయాల నటి ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ-నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com